
# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్..

2 లో



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 19 | మార్చి | 2025 | పేజీలు:6



# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**
**ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ పేపర్లు ఎన్నికల వ్యవస్థకు కీలకమని అదనపు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పటి కప్పుడు సమీక్ష చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. జిల్లాలో ఫారం 6 క్రింద 4 వేల 734 దరఖాస్తులు రాగా, 3 వేల 267 నూతన ఓటర్లను నమోదు చేశామని, 943 దరఖాస్తులు తిరస్కరించామని, 550 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 7 క్రింద 3 వేల 352 దరఖాస్తులు **మిగతా 6లో**

- రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులు అమలు
- మండలంలో కనీసం 5 ఫామ్ పాండ్లు, 15 రేయిన్ హార్వెస్టింగ్ పిట్‌లను నిర్మించాలి
- గ్రామాలలో సామాజిక ఇంకుడు గుంతలు, డ్రైయిన్ నిర్మాణానికి చర్యలు



# ఉపాధి పనులపై కలెక్టర్ సమీక్ష

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులను జిల్లాలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద కేటాయించిన పనుల లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని అటవీ ప్రాంతాలలో ట్రెంచ్, ఫీల్డ్ చానల్స్, చెరువు కాల్వల పూడిక తీత, మొదలగు పనులను రాబోయే 10 రోజులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఉపాధి హామీ క్రింద చేపట్టాలని, వీటి ద్వారా మన లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. అటవీ భూములకు బౌండరీ ట్రెంచ్ లు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ కూలీలకు పని దొరకడంతో పాటు అటవీ భూముల సంరక్షణ, వివాదాలను తగ్గించేందుకు ఉపయోగపడుతుందని, అటవీ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో ట్రెంచింగ్ చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. రైతులను భాగస్వామ్యం చేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని - **మిగతా 2లో**

**కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**పట్టణంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ**
**పండుగలా కాంగ్రెస్ పరిపాలన : బీసీ నాయకులు**

# బీసీ బిల్లుపై హర్షం

**సత్తుపల్లి, మార్చి18 (ప్రజా జ్యోతి) :** దశాబ్దాల కాలంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యను భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు న్యాయం చేశారని,బీసీ సంఘం నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని బీసీ నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పట్టణంలో ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక రింగ్ సెంటర్లో బాంబులు కాల్చి పండగ వాతావరణాన్ని కల్పించారు. ఈ సందర్భంగా బీసీ రాష్ట్ర నాయకులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం బీసీలను అనిచి వేసిందని,ఇచ్చిన మాట ప్రకారం - **మిగతా 2లో**



## అంతరాష్ట్ర దొంగ అరెస్ట్..

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** 90 చోరీ కేసుల్లో నిందుతుడు తిరువీదుల సురేందర్.35సం,, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన నిందుతుడు ఆఫ్‌లైన్ గూగుల్ మ్యాప్ మార్కింగ్ ద్వారా చోరీలు.. 2024 నవంబర్ 25 న రాజమండ్రి జైలు నుండి బెయిల్ వచ్చిన మూడు నెలలలోనే ఆంద్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జిల్లాలో 43 దొంగతనాలు. 45 లక్షల విలువ చేసే 461 గ్రాముల బంగారం, 424 గ్రాముల వెండి ఆభరణాలు చోరీ.. దొంగిలించిన చోరీ సొత్తు శ్మశానవాటికలో పాతిపెట్టిన నిందుతుడు. ఇటీవల సత్తుపల్లి బస్‌స్టాండు లో కానిస్టేబుల్ నరేష్ పై కత్తితో దాడిచేసి పారిపోయిన నిందుతుడు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్.

# బీసీ బిల్లుపై హర్షం


(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ 42% బీసీలకు అసెంబ్లీలో బిల్లు పెట్టడం ఆనందకరమని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఎందరో బీసీలను వాడుకొని వారి భవిష్యత్తును చూపెట్టలేకపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చిన 17 నెలలకే బీసీలకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించారని సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని, రాబోయే స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ కు అత్యధిక మెజారిటీ ఇచ్చేందుకు బీసీలంతా కట్టుబడి పోరాటం చేస్తామన్నారు. అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ, బీసీలకు మరియు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 6వేల కోట్లు రూపాయలను రాజీవ్ యువ వికాసం కోసం యువతకు ఉపాధి అందిస్తున్నది ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దేనని, కాంగ్రెస్ మంత్రివర్యులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లకు అభి నందనలు తెలియజేశారు. ఈ రాజీవ్ యువ వికాసం ద్వారా విద్యార్థులు తవ ౦కు నైపుణ్యం గల పని ద్వారా జీవనోపాధి ఏర్పాటు చేసుకోవడం వలన జీవన వ్యవస్థ మెరుగుపడు తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 6 గ్యారంటీ లే కాకుండా ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందిస్తు న్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుండ్ల నరసింహారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు,కొప్పుల నరేందర్ రెడ్డి,మానుకోట ప్రసాద్,రఫీ,కమల్ పాషా, గండ్ర విజయసారథి రెడ్డి,శివ వేణు,గాదె చెన్నారావు,5 మండలాల యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్

**విద్యుత్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** విద్యుత్ శాఖ చేపట్టిన వేసవి కార్యాచరణలో భాగంగా మెరుగైన, అంతరాయములు లేకుండా ఉండేందుకుగాను ప్రత్యామ్నాయ 33కెవి విద్యుత్ లైన్ ను బల్లెపల్లి సెక్షన్ లోని 33/11కెవి ఐ డి ఏ ఉపకేంద్రం కు సుమారు 25 లక్షల వ్యయం తో నూతనంగా నిర్మించడం జరిగింది. అట్టి 33కెవి లైన్ ను ఈ రోజు ఖమ్మం జిల్లా సూపరిండెంట్ ఇంజనీరు శ్రీ ఐ. శ్రీనివాసాచారి,ఖమ్మం డివిజన్ డివిజనల్ ఇంజనీర్ యన్. రామారావు సమక్షంలో చార్జి చెయ్యడం జరిగింది. దీని వలన బల్లెపల్లి సెక్షన్ పరిధిలోని ఖానాపురం, బల్లేపల్లి, పాండురంగాపురం, బాలపేట, జయనగర్ కలని తదితర ఏరియా లో అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో రఘునాథపాలెం సబ్ డివిజన్ అధికారి ఎం. సంజీవ కుమార్, బల్లెపల్లి సెక్షన్ అధికారి పి. నాగేశ్వరరావు మరియు ఇతర సెక్షన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# మద్య గేటు ప్రాంతంలో ఆర్‌యూబీ నిర్మించాలి : ఆర్‌జేసీ కృష్ణ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరంలో నీ మద్య గేట్ ప్రాంతం లో ఆర్ యు బి నీ వెంటనే నిర్మించాలని త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుండాల కృష్ణ,కమిటీ అధ్యక్షులు సన్నే ఉదయ్ ప్రతాప్ డిమాండ్ చేశారు. మద్య గేటు ప్రాంతంలో ఆర్ యు బి నీ నిర్మించాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ల ఆధ్వర్యం లో అఖిల పక్ష పార్టీల ప్రతినిధులు బడ్జెట్ హోటల్ నుండి గేటు వరకు ర్యాలీ నిర్వహించి గేటు ప్రాంతాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాంతం లో గేటు వేసి ఉంచడం వల్ల వన్ టౌన్ ప్రాంతానికీ, త్రీ టౌన్ ప్రాంతానికి సంబందాలు తెగిపోయాయని తెలిపారు.ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వ్యాపారాలు కుదేలైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్య వల్ల వ్యాపార కూడలి గా వున్న వన్ టౌన్, త్రీ టౌన్ ప్రాంతాలతో పాటు పనుల నిమిత్తం అటుగా వెళ్ళే ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ప్రభుత్వ అధికారులు ఈవిషయమై తగు చర్యలు తీసుకొని ఆర్ యు బి నీ వెంటనే నిర్మించాలని కోరారు.అనంతరం హైదారాబాద్ నుండి ఈ సమస్య ను తెలుసుకొనేందుకు వచ్చిన రామారావు కు వినతి పత్రం సమర్పించారు.ఈ



కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు,సిపిఎం బాధ్యులు యర్రా శ్రీకాంత్,యర్రా శ్రీను, సిపిఐ బాధ్యులు నూనె శశిదర్ లతో పాటు వ్యాపార వర్గాల బాధ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులపై కలెక్టర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేయాలని అన్నారు. అటవీ ప్రాంతంలో వాటర్ అబ్జర్వింగ్ మొక్కల పెంపకం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. వ్యవసాయ శాఖ క్రింద కొత్త పంట కాలువలు, ఫామ్ పాండ్ల ను గుర్తించి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే మంజూరు చేసి 24 గంటలలో పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. భూగర్భ జలాలు తగ్గిపోతున్న ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి తిరుమలాయపాలెం, వైరా, ఏన్కూర్, సింగరేణి మండలాలలో 15 చొప్పున రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో సంప్రదించి ఆసక్తి గల వారి పొలాల్లో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టా లని, మండలానికి కనీసం 5 ఫామ్ పాండ్లు ఏర్పాటు కావాలని అన్నారు. జిల్లాలో హార్టికల్చర్ క్రింద పంట లను పెంచేందుకు కూడా ఉపాధి హామీ పథకం వినియోగించుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ క్రింద ట్రెంచింగ్ ఏర్పాటు మంజూరు చేసిన పను లను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నీటిపారుదల శాఖ క్రింద ఫీల్డ్ చానల్స్, నీటి కాల్వల ను శుభ్రం చేయాలని అన్నారు. ప్రతి మండలంలో




రెవెన్యూ శాఖకు సంబంధించిన 20 స్థలాలు, హార్టి కల్చర్ పరిధిలో 20 స్థలాలు , వ్యవసాయ శాఖ తం పున రెయిన్ హార్వెస్టింగ్ పిట్లను నిర్మించేందుకు చర్య లు చేపట్టాలని అన్నారు. మనం నేడు చేపట్టే కార్యా చరణ ద్వారా భవిష్యత్తులో భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఉపయోగపడుతుం దని అన్నారు. జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్న గ్రామ పంచాయతీలలో అవసరమైన సామాజిక ఇం కుడు గుంతలు, డ్రెయిన్ నిర్మాణ పనులను గుర్తిం చాలని, వీటిని వెంటనే మంజూరు చేసి మూడు రోజు లలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కనీసం 40 గ్రామాలలో ఈ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండ లంలో అత్యధికంగా డెంగ్యూ కేసులు గతంలో నమో దయ్యాయని, రాబోయే కాలంలో ఇవి పునరావృతం కాకుండా ఎక్కడ నీటి నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, డిఎల్పిఓ రాంబాబు, ఎంపీడీఓ లు, అటవీ, ఉద్యానవన శాఖ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల ఓ అండ్ ఎం ఉద్యోగులకు అవగాహన

**ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్**

**ఇనుగుర్తి శ్రీనివాసాచారి**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఓ అండ్ ఎం ఉద్యోగులు భద్రతా పట్ల అత్యంత జాగ్రత్త గా వ్యవహరించాలని , ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తూ భద్రత పరికరాలు అందచేస్తున్నామని జిల్లా విద్యుత్ శాఖ అధికారి తెలిపారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి, క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉద్యోగులందరూ ఈ క్రింది నివారణ చర్యలు చేపడుతున్నామన్నారు. సెక్షన్ ఇంఛార్జి ప్రతిరోజూ 15 నిమిషాలు పనికి ముందు భద్రతా చర్యల గురించి సిబ్బందితో చర్చించాలి. అనుమతి కలిగిన అధికారి తగిన జాగ్రత్తతో మాత్రమే లైన్ క్లియర్ ఇవ్వాలి, ఫోన్ ద్వారా లైన్ క్లియర్లను ఇవ్వడాన్నినివారించాలి . విధుల్లో ఉన్న బ్రేక్ డౌన్ వర్క్ లొకేషన్ వద్ద ఉండాలి మరియు లైన్ డిశ్చార్జ్ చేయబడిందని మరియు పనిని నిర్వహించడానికి సురక్షితంగా ఉండేలా చూసుకోవాలి. ఫీల్డ్ సిబ్బందికి అన్ని భద్రతా పరికరాలను అందుబాటులో ఉంచాలి., తప్పనిసరిగా వినియోగించేటట్లు చేయాలి. HT/LT లైన్ల పనిని ప్రారంభించే ముందు చేతి తొడుగులు ఎర్త్ డిశ్చార్జ రాడ్ మరియు వోల్టేజ్ డిటెక్టర్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి. మరియు తప్పనిసరిగా వినియోగించేటట్లు చేయాలి. లైన్ సమీపంలో వోల్టేజ్ డిటెక్టర్ ను ఉంచడం మరియు ఎర్త్ డిశ్చార్జ్ రాడ్ ను తాకడం ద్వారా లైన్ డెడ్ గా ఉందని నిర్ధారించుకోవాలి , లైన్ కు రెండు వైపులా సరైన ఎర్తింగ్ కోసం అన్ని దశల్లో ఎర్త్ డిశ్చార్జ రాడ్ ను ఉపయోగించండి. 33 %ఖ౦ ఽ 11 ఖ౦% లైన్ యొక్క సింగిల్ లైన్ నమూనా రేఖ చిత్రాన్ని ప్రతి సెక్షన్ ఆఫీసు వద్ద ఏబి స్విచ్, డబుల్ పాయింట్ ఆఫ్ సప్లై, హెచ్ టి లైన్ క్రాసింగ్ లొకేషన్ సూచిస్తూ ప్రదర్శించాలి . మరియు ప్రతి సిబ్బందికి వద్ద ఒక కాపీని అందుబాటులో ఉంచుకోవాలి. బ్రేకర్లు మరియు రిలేల యొక్క సరైన పనితీరును నిర్ధారించడం మరియు విశ్వసనీయ రక్షణ కోసం ఫీడర్ మరియు ఎల్ వి బ్రేకర్స్ రిలేలలో తగిన ఇ ఎల్ అండ్ ఓ ఎల్ సెట్టింగ్లను మార్చాలి . సెక్షన్ ఆఫీసర్ మరియు సబ్ డివిజన్ ఆఫీసర్ (%ూణజు%) వద్ద బ్రేక్ డౌన్ల సమాచారం మరియు నిర్వహణ పనులు చేసిన ఫీల్డ్ సిబ్బంది పేర్లు ఉండాలి.మెయింటెనెన్స్,అవుట్ వర్క్ జరుగుతున్న చోట సెక్షన్ ఆఫీసర్/ఏడీఈ ఆకస్మిక తనిఖీ చేయాలి మరియు భద్రతా ప్రక్రియలో ఏదైనా ఉల్లంఘన ఉన్నట్లు గుర్తించినట్లయితే చర్యలను తీసుకోవాలి. డివిజనల్ ఇంజనీర్/టెక్నికల్/సర్కిల్ ఆఫీస్ నోడల్ సేఫ్టీ ఆఫీసర్ ఓ అండ్ ఎం సిబ్బంది భద్రతా నిబంధనలకు లోబడి పనిచేస్తున్నారో లేదో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. టీజీ ఎన్పీడీసీఎల్ లో తాజా ప్రమాణాల భద్రతా విధానాలతో ఉద్యోగులకు తగు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సిబ్బందికి అన్ని రకాల భద్రత పరికరాలు అనగా హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ షార్ట్ , సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్ మొదలైనవి అందచేస్తూ , నియమిత కాల వ్యవధిలో సమీక్షలు నిర్వహిస్తూన్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి నుండి సమిష్టి కృషి అవసరమని, సమర్థవంతంగా తగ్గించడానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యమని , నిరంతర శిక్షణ మరియు భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన సంస్థలోని భద్రతా ప్రమాణాలను పెంచగలుగుతున్నామని తెలిపారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యదాతథంగా ఉంచాలి

## లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం

### ఖమ్మం జిల్లా, నగర ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు హెచ్చరిక



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం నిన్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును మార్చడం పట్ల ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం మరియు ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సోదరులంతా కలిసి ఖమ్మంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి పొట్టి శ్రీరాములు పేరు మార్చడాని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించి నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోకపోతే ఈ నిరసన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేసి ఆర్యవైశ్యుల యొక్క సత్తా చూపిస్తామని ఆర్యవైశ్యులంతా ముక్త కంఠంతో నినదించారు . ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి , శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు , ఉమ్మడి జిల్లాల వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు , చాంబర్ ఆఫ్ కామర్స్ ఖమ్మం అధ్యక్షులు చిన్ని కృష్ణారావు , ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొప్పు నరేష్ కుమార్ , ప్రముఖ బిజెపి నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్ , కిరాణం అండ్ జాగరీ మర్చంట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వేములపల్లి వెంకటేశ్వరరావు , జిల్లా ఆర్య సంఘం మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ పాలకవర్గం మాశెట్టి వరప్రసాద్ , రాయపూడి రవికుమార్ , రాయపూడి జయరారమ్ , ఊటూరి లక్ష్మీ నరసరావు , యడమకంటి రామారావు , గుంటుపల్లి దివాకర్ గుప్తా , కూరా శ్రీనివాస్ , బూర్లె పుల్లారావు , చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి రవి , జిల్లా మాజీ నాయకులు వనమా విశ్వేశ్వరరావు , నూకల శ్రీనివాస్ , వనమా కిరణ్ కుమార్ , తెలంగాణ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ విన్నమూరి వెంకట సుబ్బారావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ గౌరవ సలహాదారులు కొంకిమల్ల మృత్యుంజయరావు , మిట్టపల్లి కిరణ్ కుమార్ , మిట్టపల్లి సత్యం బాబు , ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం విద్యా కమిటీ చైర్మన్ పాల్వాయి వెంకటేశ్వరరావు , రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ , తేలుకుంట ధనుంజయ రావు , బీజ్యాల విశ్వనాథం కల్చరల్ కమిటీ చైర్మన్ కందిబండ వేణుగోపాల్ , కొత్తూరు రమేష్ చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేంకట నారాయణ , మహిళా ఆర్యవైశ్య సంఘం నాయకులు యర్రం సుజాత సముద్రాల రాజేశ్వరి , రాయపూడి ఫణి రాజ్ తదితరులు పాల్గొన్నారు మరియు ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయపక్షాలు మద్దతు తెలిపాయి . రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చర్యను తీవ్రంగా ఖండించారు .

# కమర్షియల్ బకాయిలపై అధిక దృష్టి పెట్టాలి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఆస్తి పన్ను వసూళ్ల సమీక్ష ఆర్థిక సంవత్సరం ముగింపు దృష్ట్యా వసూళ్లను వేగవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆర్ ఓ,ఆర్ ఐ లతో జరిగిన ఈ సమీక్షలో ముఖ్యంగా కమర్షియల్ బకాయిలపై అధిక దృష్టి పెట్టాలని, 100% వసూళ్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన స్థితిలో బకాయిలు ఉన్న ఆస్తులను సీజ్ చేయడానికి వెనుకాడొద్దని స్పష్టం చేశారు. బిల్ కలెక్టర్ల పనితీరు: ప్రతి బిల్ కలెక్టర్ ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు తమ తమ డివిజన్లలో కలెక్షన్‌పై కేంద్రీకృతం కావాలి. కమర్షియల్ ఏరియాల్లో రాత్రి పూట కలెక్షన్ నిర్వహించాలి. ఉదయం,సాయంత్రం నివాస ప్రాంగణాల్లో పన్ను వసూలు చేయాలి, ఉద్యోగస్తులు ఇంట్లో ఉండే సమయాన్ని ఉపయోగించుకోవాలి. వ్యాపారస్తుల నివాస సమాచారం: వ్యాపారస్తులు నివాసం ఉంటున్న ప్రాంతాన్ని కనుగొని సంబంధిత బిల్లింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని పన్ను వసూలు చేయాలి. ఏమైనా సమస్యలు వస్తే ఆర్ ఓ , ఏఎంసి లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని, సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సెలవులు రద్దు: మార్చి 31 వరకు రెవెన్యూ సిబ్బందికి సెలవులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత వసూళ్ల స్థితి:

మొత్తం గృహాల సంఖ్య: 80,348

మొత్తం డిమాండ్: ?33.02 కోట్లు

ఇప్పటికే వసూలైన మొత్తం: ?24.92 కోట్లు

ఇంకా వసూలు చేయవలసిన మొత్తం: ?8.10 కోట్లు

ఈ సమీక్ష ద్వారా మిగిలిన వసూళ్లను వేగంగా పూర్తి చేసి ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.త

# వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేత



**రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి) :** మండలంలోని కోయచలక గ్రామానికి చెందిన బొమ్మర్తి శంకర్ కు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధంశెట్టి హనుమంతరావు, ఆర్థిక సహాయాన్ని శంకర్ ఇంటి వద్ద కు ఆర్థిక సహాయం చేశారు. అదే విధంగా కాంగ్రెస్ నాయకుడు చెరుకూరి ముత్తయ్య తన వంతు ఆర్థిక సహాయం చేసారు. కొంతకాలంగా శంకర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల కోసం పడుతున్న ఇబ్బందులను గురించి విషయాన్ని తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్టి ఆర్థిక సహాయం మొత్తాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితుడు ఇంటికి వెళ్లి అందించి పరామర్శించారు. ఇకముందు కూడా అండగా ఉంటామని బాధితులు శంకరకు కు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లోఏఎంసి డైరెక్టర్ సీతారాములు , మాజీ సర్పంచ్ రామ్ ప్రసాద్ , మాజీ ఉప సర్పంచ్ తోట నాగయ్య , చెరుకూరి నాగయ్య , చెరుకూరి కొండయ్య , మాజీ వార్డ్ మెంబర్ మల్లయ్య , రజక సంఘం నాయకులు మల్లెల సీతారాములు , మునగంటి కృష్ణ , వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ కు పరామర్శ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఆర్.కృష్ణయ్య,బీదా మస్తాన్ రావులు ఇటీవల తన తండ్రిని కోల్పోయిన కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ శాఖల మంత్రి భూపేందర్ యాదవ్,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. భూపేందర్ యాదవ్ తండ్రి బాబు కదమ్ సింగ్ యాదవ్ తన 92వ ఏటా ఈనెల 15వతేదీన మృతి చెందారు. ఎంపీలు రవిచంద్ర,కృష్ణయ్య, మస్తాన్ రావులు హర్యానాలోని జమాల్ పూర్ వెళ్లి బాబా కదమ్ సింగ్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ తదితర ప్రముఖులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



**కల్లూరు, మార్చి 18 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టియుడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఎస్కే ఖాదర్ బాబా అన్నారు. మంగళవారం ఆయన పట్టణ కేంద్రంలో జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి కమిటీ సభ్యత్వాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా అనేక సంవత్సరాల నుంచి పని చేస్తూ ప్రభుత్వం నుంచి రావలసిన రాయితీలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అక్రిడిటేషన్ కార్డులు వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించాలని కోరారు. మండలంలో పనిచేస్తున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టు టియుడబ్ల్యూజే(ఐజేయు )కమిటీ నందు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. తమ సభ్యత్వం కొరకు 630 5929 199 ,9866655654నంబర్ను సంప్రదించి సభ్యత రుసుము చెల్లించి రసీదు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ బాధ్యులు సతీష్,శ్రీకాంత్, నియోజకవర్గ కమిటీ బాధ్యులు ధర్నాసి బాలరాజు,వేము రాంబాబు,కోట పుల్లయ్య,జర్పుల సురేష్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పెషల్ డ్రైవ్ ద్వారా కంటి పరీక్షలు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి కళావతి భాయ్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిల్లా లో ప్రభుత్వ స్కూల్, హాస్టల్ నందు గల (3,557) విద్యార్థులకు స్పెషల్ డ్రైవ్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది అట్టి విద్యార్థులలో (3,079)మంది విద్యార్థులకు కళ్ల జోళ్ళు అవసరం అని వాటిని హైదరాబాద్ నుండి తెప్పించటం జరుగుతుంది. మొదటి దఫ్ఫాగా వచ్చిన (984)కళ్ల జోళ్లను ఆయా స్కూల్స్, హాస్టల్స్ కి పంపటం జరిగిందని, అట్టి వాటిని స్థానిక స్కూల్స్, హాస్టల్స్ టీచర్స్ విద్యార్థులకు డిస్ట్రిబ్యూషన్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి కోరారు. రెండవ దఫ్ఫా వచ్చిన వాటిని కూడా త్వరలో పంపుతామని ఆమె తెలిపారు.

## హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** వ్యక్తిని గొడ్డలితో దారుణంగా నరికి చంపిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీనివాస్ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. పాత కక్షల నేపథ్యంలో 19.2.2023న కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పాటిబండ్ల శ్రీనివాసరావు ను అదే గ్రామానికి చెందిన అతడి బంధువు పాటిబండ్ల శివ చెన్నూరు - రంగాపురం రోడ్డుపై కత్తితో దారుణంగా నరికి చంపాడని మృతుడి భార్య కృష్ణమ్మ కల్లూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు శివతోపాటు అతడి తల్లి రమాదేవి, తండ్రి అర్జునరావు, నూతలపాటి నారాయణరావు, పస్తం రంగారావు మొత్తం ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం ఎ1 శివ, ఎ5 రంగారవులపై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ అబ్దుల్ బాషా వాదించగా ఐవోలుగా హనోక్ (సీఐ), రఘు (ఎస్సై), సీడీవో మల్లికార్జునరావు సహకరించారు. వీరిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారు అభినందించారు.

## చీటీల మోసం కేసులో వ్యక్తికి ఏడు సంవత్సరాల జైలు

**రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి) :** 2017 సంవత్సరంలో జీ.కే బంజారా గ్రామం రఘునాథపాలెం మండలం గ్రామానికి చెందిన బానోత్ వీరన్న అను అతను చిట్టిల వ్యాపారం నడుపుతూ కొంతమంది వ్యక్తుల వద్ద నుండి 86,87,832 రూపాయలను వసూలు చేసి తన సొంతానికి వాడుకున్నాడని కాస్తల ఉపేందర్ పాపటపల్లి రఘునాధపాలెం మండలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కోర్టు నందు చార్షీట్ ఫైల్ చేయగా ఈరోజు అతనికి గౌరవ పి డి జె కోర్ట్ ఖమ్మం ఏడు సంవత్సరాల కఠిన కారగార శిక్ష మరియు లక్ష 50 వేల రూపాయల జరిమానాను విధించినారు

## బీసీల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య



**కూసుమంచి, మార్చి 18 (ప్రజా జ్యోతి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రతిపాదిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం, సభలో బిల్లు ఆమోదం పొందడం చరిత్రాత్మక మని, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారి పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పెంద్ర అంజయ్యఅభివర్ణించారు. బీసీలకు మద్దతుగా కాంగ్రెస్ ఉందని చెప్పడానికి రిజర్వేషన్ల పెంపే నిదర్శనమని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను విజయవంతంగా అమలు చేశార ని పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వమే కులగణన సర్వే చేసిందని చెప్పారు. సర్వే వివరాల ఆధారంగా రిజర్వేషన్ కల్పించడం సంతోషకరమన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకొచ్చిన బిల్లును శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలకనుందని పెంద్ర అంజయ్య పేర్కొన్నారు. బీసీలందరు ప్రజా ప్రభుత్వాన్ని గౌరవించాలని, వోన్ చేసుకోవాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల అమలుపై బీసీ బిడ్డలందరు సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే రాందాస్‌తోనే అభివృద్ధి సాధ్యం : మేదర టోనీ




**కారేపల్లి, మార్చ్ 18, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారమే ఏజెండాగా వైరా శాసనసభ్యులు పనిచేస్తున్నారని మండల ఎస్సీ సెల్ నాయకులు మేదరి టోనీ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు.అధికారం చేపట్టిన మూడు నెలల వ్యవధిలోనే ఏ ఎమ్మెల్యేకి సాధ్యం కాని రీతిలో ఒకేసారి 10 సీసీ రోడ్లను మంజూరు చేయించారని అన్నారు.గత కొన్ని సంవత్సరాల నుండి కరెంట్ పోల్స్,విద్యుత్ సౌకర్యం లేక అవస్థలు పడుతున్న సమస్యను తెలుసుకొని 70 కరెంటు పోల్స్,కొత్త కరెంట్ లైన్లను మంజూరు చేసి సమస్యల నిలయంగా అంధకారంలో ఉన్న స్థానికులకు అండగా నిలిచారన్నారు.వర్షాకాలం వస్తే పూర్తిగా బురదమయంగా కనిపించే అంతర్గత సీసీ రోడ్లకు ఈజీఎస్ ద్వారా 2.70 లక్షల వర్క్ ఆర్డర్ చేయించి సుమారు 60 సిసి రోడ్లకు మహర్దశ కల్పించడమే కాక ఎస్సీ స్మశాన వాటికకు 25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డులు సైతం మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కే దక్కుతుందని అన్నారు.ఎన్నో ఏళ్లుగా శాశ్వత పరిష్కారం అధికారులు చూపకపోవడంతో బీసీ కాలనీ ప్రాంతంలో నీటి సమస్య తీవ్రంగా మారింది. అధికారులతో మాట్లాడి నూతన పైపులైన్ను ఏర్పాటు చేసే విధంగా అధికారులను అప్రమత్తం చేసి కాలనీ వాసులకు శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరించడానికి శ్రీకారం చుట్టారు.ఇవే కాకుండా బాదిత కుటుంబాలను పరామర్శిస్తూ ఆ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఇలా ఒక్కటేమిటి గ్రామంలోని అన్ని కులాల వారిని మతాల వారిని సమానంగా ఆదరిస్తూ...వారు చేసే ప్రతి కార్యక్రమంలో చేదోడువాదొడుగా నిలవటం ఆయన మంచితనానికి నిదర్శనమని అన్నారు. ఇలా గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ అభివృద్దే ధ్యయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని,రాబోయే రోజుల్లో కారేపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి సాధించడంలో స్థానిక నాయకత్వం అండగా ఉంటూ,వెన్నుదన్నుగా నిలుస్తామని పేర్కొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలి

### కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి

**తిరుమలాయపాలెం, మార్చి 17, (ప్రజా జ్యోతి) :** విద్యార్థులు శ్రద్ధ తో చదువుకొని ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కీర్తిశేషులు నూకల నరేష్ రెడ్డి జ్ఞాపకార్థం మండల పరిధిలోని పడమటితండా ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు బ్యాగుల పంపిణీ చేయడం జరిగింది. ఈ బ్యాగులో పంపిణీ ప్రోగ్రాం లో డొనేషన్ నూకల నరేష్ రెడ్డి జ్ఞాపకార్థంగా పడమటి తండా కు చెందిన భూక్యా అశోక్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, నూకల అభినవరెడ్డి, బానోత్ సీతారామ్, భూక్యా ప్రవీణ్, గోగులోత్ శంకర్, ఉప సర్పంచ్ అజ్మీర సురేష్, బానోత్ సురేష్, బాదావత్ రాందాస్, ఇస్లావత్ లాలు, గుగులోత్ కాశీరాం, నునావత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు పాత కాలువకు వారబందీ చేసే అధికారం లేదు

### సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్

**కూసుమంచి, మార్చి 18 (ప్రజా జ్యోతి) :** పాలేరు రిజర్వాయర్ కింద ఫస్ట్ ఫెజ్ లో ఉన్న పాత కాలువకు వారబందీ ఇవ్వటం సరియైనది కాదని సిపిఎం పార్టీ, మరియు తెలంగాణ రైతు సంఘం అనేకసార్లు రైతాంగంతో కలిసి ప్రజా ప్రతినిధులకు,అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అధికారులు ప్రజా ప్రతినిధులు కూడా పాత కాలువకు వారబందీ ఉండదని హామీ ఇచ్చారు. అలాగే మండల స్థాయిలో జరిగే సమీక్షసమావేశంలో ఇదే విషయం పత్రికల్లో స్టేట్మెంట్లు కూడా వచ్చాయి. కానీ వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా 14న పాత కాలువకునీరు బంద్ చేయడాన్ని కూసుమంచి సిపిఎం పార్టీ, తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది పాలేరు పాతకాలవకు నీరు బంద్ చేసే హక్కు ఎవరికీ లేదని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా రైతాంగం చేసిన విజ్ఞప్తుల్ని హక్కులని కాలరాస్తూ అధికారులు తీసుకునే నిర్ణయం సరి అయింది కాదు. పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని రైతుల హక్కులను కాపాడాలని వారబందీ లేకుండా అధికారులను ఆదేశించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్,తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మత్రావు, ఎడవెల్లి రమణారెడ్డి డిమాండ్ చేశారు. పాతకాలం నీరు విడుదల చేయని పక్షంలొ గత సంవత్సరం మాదిరిగా రైతుల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారు అటువంటి పరిస్థితి రాకుండా ముందేపాలేరు పాత కాలువ రైతాంగంతో వారి పంటలు ఎండిపోకుండా వాళ్ళ హక్కులు కాపాడే విధంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు



# గిరిజన హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**తిరుమలాయపాలెం, మార్చి 18, (ప్రజా జ్యోతి) :** తిరుమలాయపాలెం మండల కేంద్రం లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గిరిజన హాస్టల్ లో పనిచేస్తున్న డైలీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. మధు మాట్లాడుతూ ఇంతకు ముందు వస్తున్న 22,000 జీతాన్ని 15 వేలకు తగ్గించటం అన్యాయమని జీతాలు పెంచాల్సిన ప్రభుత్వం జీతాన్ని తగ్గించటం చాలా దారుణమని, వాళ్ళ కుటుంబ కనీస అవసరాలకు కూడా జీతాలు సరిపోవడం లేదని, వాళ్లకు జీతాలు పెంచి వారి సమస్యను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన హాస్టల్స్ ముందు ధర్నా చేస్తున్న డైలీ వర్కర్స్ ను సందర్శించి సంఘీభావం తెలియజేసీ, 68 జీవోను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, తుళ్లూరు నాగేశ్వరరావు, అరుణ, కమల, లక్ష్మి, యూనియన్ లీడర్స్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి 24 ధర్నా

## సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను



**తిరుమలాయపాలెం, మార్చి 29, (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24వ తారీఖున మండల కేంద్రంలో జరిగే ధర్నాకు మండల ప్రజలు తరలిరావాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు. శ్రీను మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వమిచ్చిన వాగ్దానాలను అమలు పరచాలని కోరుతూ, ఈ నెల 24వ తారీఖున మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కట్టుకోవడానికి ఇండ్లు రాక ఎదురుచూస్తున్నారని, రేషన్ కార్డులు, పెన్షన్లు, కొత్త ఇండ్లు, భూ సమస్యలు, రైతు భరోసా, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, ఈ సమస్యలు పరిష్కారం కాక మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారని, ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మండలంలోని బీరోలు, బచ్చోడు, బంధం పల్లి, హస్నాబాద్, మేడపల్లి, పిండిప్రోలు గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, బింగి రమేష్, గుండమల్ల ఉపేందర్, సకినాల వెంకన్న, పుష్పంగు వీరన్న, బండారి సైదులు, తంగిల రమేష్, కొత్తపల్లి వెంకన్న, దిండు మంగపతి, దాసరి మహేందర్, బొప్పుల ప్రసాద్, సుధాకర్, దొడ్డలింగస్వామి, పప్పులు ఉపేందర్ పాల్గొన్నారు.

# చేపల పెంపకంపై మత్స్యకారులకు అవగాహన సదస్సు




**కూసుమంచి, మార్చి 18 (ప్రజా జ్యోతి) :** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకా రంతో, భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, ములుగు జిల్లా తెలంగాణ (షెడ్యూల్ ట్రైబ్) మత్స్య కారులకు జరుగుతున్న మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వ రోజు కార్యక్రమంలో భాగంగా మత్స్య కారులు ఖమ్మం జిల్లాలోని మంగళ గూడెం లో గల రీ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ (రాస్) లో పెంచతగ్గ వివిధ రకాల చేప జాతుల గురించి, వాటి పెంపకంలో పాటించవలసిన వివిధ రకాల మేళకువలను గురించి క్షేత్రస్థాయిలో మత్స్యకారు లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో వైరాలో గల చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో గల ఎకో ఫ్రెండ్లీ ఫిష్ హేచరీ ను క్షేత్రస్థాయిలో సందర్శించి హేచరీలో చేప పిల్లల తయారీ మరియు పాటించవలసిన మెళకువల గురించి అడిగి తెలుసుకున్నారు. చివరిగా విజయ్ కుమార్ కోరమేను ఫిష్ ఫార్మ్ మరియు హేచరీ, నేరెళ్లపల్లి నల్లగొండ జిల్లాను మత్స్యకారులు క్షేత్రస్థాయిలో సందర్శించి కోరమీను బ్రీడింగు పెంపకంలో చేపట్టవలసిన మెలకువలను సంబంధించిన రైతును అడిగి సంక్షిప్తంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లానుంచి సుమారు 10 మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ కు పరామర్శ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఆర్.కృష్ణయ్య,బీదా మస్తాన్ రావులు ఇటీవల తన తండ్రిని కోల్పోయిన కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ శాఖల మంత్రి భూపేందర్ యాదవ్,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.భూపేందర్ యాదవ్ తండ్రి బాబు కదమ్ సింగ్ యాదవ్ తన 92వ ఏటా ఈనెల 15వతేదీన మృతి చెందారు.ఎంపీలు రవిచంద్ర,కృష్ణయ్య, మస్తాన్ రావులు హర్యానాలోని జమాల్ పూర్ వెళ్లి బాబా కదమ్ సింగ్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ సందర్భంగా ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ తదితర ప్రముఖులు ఉన్నారు.



## ఘోర రోడ్డు ప్రమాదం



**కల్లూరు మార్చి 18(ప్రజా జ్యోతి):** కల్లూరు ఎన్ ఎస్ పి తిరువూరు క్రాస్ రోడ్ రింగ్ వద్ద మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన డబ్ల్యూ బి 11 డి 5887 నెంబర్ గల కంటైనర్ డ్రైవర్ గోబర్ధన్ రాయ్ రాంగ్ రూట్లో నిర్లక్ష్యంగా అతివేగంగా నడుపుతూ ఏపీ 7 ఎస్ 8514 నెంబర్ గల మోటార్ సైకిల్ ను గుద్దగా మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తి కాలికి చేతులకు బలమైన గాయాల అవ్వగా వెనక కూర్చున్న దుబ్బాక రాజారావు(50) అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు విస్సన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామ నివాసిగా గుర్తించినట్లు వారు తెలియజేశారు.అల్లుడు కొలికపోగు ప్రసాద్ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలియజేశారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ



**కారేపల్లి, మార్చి 18, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండలం జడ్పీహెచ్ఎస్ మాణిక్యారం పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 13 మంది విద్యార్థులకు రూప్ల తండా ప్రభుత్వ ఉపాధ్యాయులు నునావత్ వెంకన్న తన సొంత ఖర్చుతో మంగళవారం ప్యాడ్, పెన్ను, పెన్సిల్ మొదలైన పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా పరీక్షలు రాసి ఉత్తీర్ణులై, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేళోత్ కిషన్, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు రమేష్ , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఏ. జ్యోతి, ఉపాధ్యాయులు కేవీ కృష్ణారావు, నరసింహ, నాగేశ్వర్రావు, అప్పారావు , గురుమూర్తి, కేయల్ఎన్ చార్యులు, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల నాయకులు



**కారేపల్లి,మార్చ్ 18, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండలం మాణిక్యారం గ్రామానికి చెందినకాంగ్రెస్ యూత్ లీడర్ నునావత్ అశోక్-బిందుల వివాహము మంగళవారం నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల,ఇమ్మడి తిరుపతిరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, డేగాల ఉపేందర్,శ్రీను,మల్లేష్,గణ్యా నాయక్.భూక్యా వెంకన్న,సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా మారావు,కొండబోయిన ఉమావతి. వడ్డూరి వీరబాబు. షేక్ తాజుద్దీన్,.నునావత్ గన్యా. ఈదర సందీప్ కుమార్,భూక్య రాంబాబు,భూక్య లక్ష్మణ్,ధరావత్ వికాస్,భూక్య రవీందర్,వీరన్న ఎడ్లపల్లి సైదులు,భూక్య బాలు,చంద్రు,సక్రు, తావూరియా తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్



**కూసుమంచి, మార్చి 18 (ప్రజా జ్యోతి) :** నాలుగు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతున్న నేపథ్యంలో మంగళ వారం శాసనసభ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తో పాటు,బీసీ రిజర్వేషన్ ను ఆమోదింపజేయడం పట్ల కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ వ్యక్తం చేశారు.ఇది చరిత్రలోనే నిలిచిపోయే ఘట్టం అని ఆయన పేర్కొన్నారు.రాహుల్ గాంధీ సూచనల మేరకు బిల్లును శాసనసభ లో ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన చెప్పారు. బిల్లును ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మంత్రివర్గానికి అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ నంబర్ గా.వెంకటేశ్వర్లు.



**కూసుమంచి, మార్చి 18 (ప్రజా జ్యోతి) :** తోలుత ఆర్ఎస్ ఎస్ నుండి బిజెపి పార్టీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన గడ్డం.వెంకటేశ్వర్లు వరు సగా రెండవ సారి రాష్ట్ర కౌన్సిల్ నంబర్ గా బాధ్యతలు చేబట్టారు. తోలుత జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడిగా అనంతరం కూసుమంచి మండల పార్టి కన్వీనర్ గా తదుపరి పాలేరు నియోజకవర్గ ఒబిసి ఇంచార్జ్ గా అనంతరం రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులుగా మరియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా బాధ్యతలు నిర్వహించారు. కాగా మరల వరసగా తన పనితీరు పై నమ్మకం ఉంచి రెండవ సారి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా పార్టి బాధ్యతలు అప్పజెప్ప డంతో ఆయన రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలుతెలియజేశారు.

# దేశబోయిన విక్రమ్ ప్రతాన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం నకు చెందిన దేశబోయిన.సునీల్ %డ% స్వరూప ల కుమారుడు,దేశబోయిన.విక్రమ్ ప్రతాన కార్యక్రమం నాయుడుపేట నందు పాల్గొని కాబోయే నూతన వరుడికి వస్త్రాలు అందించి, నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు సహకరించండి

**అపోహలు, అపవాదులకు చోటు ఇవ్వకండి ఎంఈఓ రాజేశ్వరరావు**



**సత్తుపల్లి, మార్చి18 (ప్రజా జ్యోతి) :** ఈనెల మార్చి 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరించాలని మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు కోరారు.పరీక్షల సమయంలో జరిగే పుకార్లు, అసత్య ప్రచారానికి తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. పరీక్షా కేంద్రాలలో ఎక్కడ సమస్యాత్మకంగా ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తానని,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేశారు. పరీక్షలు రాయనున్న విద్యార్థులు వత్తిడికి గురి కాకుండా చూడాలని సూచించారు. సత్తుపల్లి పట్టణంలో 5 పరీక్ష కేంద్రాల్లో 917 మంది, గంగారం పరీక్షా కేంద్రంలో118 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం నుంచి మొదటిసారిగా 24 పేజీల బుక్లెట్ (రూల్స్ పేజీలు) ఇవ్వడం జరుగుతుంది. పేజీకి 25 లైన్స్ వరకు ఉంటాయి. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. మొదటి రోజు గంట ముందుగా, మిగిలిన పరీక్షలకు 30 నిమిషాల ముందుగా పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తారు.

### 10 విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**సత్తుపల్లి, మార్చి18 (ప్రజా జ్యోతి) :** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేను సారం పరీక్ష రాసే పదవ తరగతి పిల్లలకు పెన్నులు,పెన్సిల్స్ స్కెల్స్ మంగళవారం సదాశివునిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లో పంపిణి చేసినారు. అలాగే సత్తుపల్లి మండల ఫస్ట్ మరియు సెకెండ్ వచ్చిన వాళ్లకు 10116/-రూపాయలు ప్రైజ్ మని ఇవ్వటం జరుగుతుంది అని తెలియ చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒత్తిడి లేకుండా విద్యార్థులు పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, గ్రామ నాయకులు ఏఎంసి డైరెక్టర్ వినుకొండ కృష్ణ మరియు టోపీ శ్రీను , ఈడా రాఘవరావు , సూరంశెట్టి సాయి కుమార్ మరియు స్కూల్ టీచర్ రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

**ఇటీవల కానిస్టేబుల్‌పై కత్తితో దాడి**
**తెలంగాణ, ఆంధ్రాలో 43కేసుల్లో నిందితుడు**
**రూ.45లక్షల సొత్తు స్వాధీనం**
**వివరాలు వెల్లడించిన సీపీ సునీల్ దత్**



**సత్తుపల్లి, మార్చి18 (ప్రజా జ్యోతి) :** సత్తుపల్లి పోలీస్ స్టేషన్ చెందిన ఐడి కానిస్టేబుల్ నరేశ్‌పై ఈనెల10న రాత్రి సమయంలో కత్తితో దాడి చేసి పరారైన అంతర్రాష్ట్ర దొంగను అరెస్ట్ చేసినట్లు సీపీ సునీల్ దత్ తెలిపారు. మంగళవారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సత్తుపల్లి మండలం కొత్తూరు సమీపంలో వైకుంఠధామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని గుర్తించి పట్టుకుని విచారించారు. ఏలూరు జిల్లా, చాట్రాయి మండలం చిత్తాపూర్ గ్రామానికి చెందిన తిరువీధుల సురేందర్‌గా గుర్తించారు. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో 90కి కేసులు పైగా ఉండగా, చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓ కేసులో నేరస్తుడిగా శిక్ష అనుభవిస్తూ,గతేడాది నవంబర్‌లో బెయిల్‌పై విడుదలయ్యాడు. అప్పటి నుంచి మొత్తం 43కేసుల్లో నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలించిన 461గ్రాముల బంగారం, 424గ్రాముల వెండి వస్తువులు, రూ. 3. 33లక్షల నగదు, రెండు, బైకులు, సెల్, దొంగతనానికి ఉపయోగించే పలు రకాల వస్తువులు స్వాధీనం చేసుకున్న ట్లు చెప్పారు. నిందితుడిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి, సత్తుపల్లి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై కవిత, పలువురు కానిస్టేబుళ్లకు రివార్డులు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో కల్లూరు ఏసీపి ఏ రఘు ,పట్టణ సీఐ టీ కిరణ్, రూరల్ సీఐ ముత్తు లింగయ్య, ఎస్సై రఘు, కల్లూరు, వేంసూరు, వీఎం బంజర్ ఎస్సైలు, కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ అసెంబ్లీలోఎస్సీ వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేపట్టడం సమంజసం కాదని ఇప్పుడు జరిగిన వర్గీకరణ శాస్త్రీయంగా న్యాయబద్ధంగా లేదని నాయకులు పేర్కొన్నారు రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యక వాదులు అంబేద్కర్ వాదులు ఖండించాలని నేతలు తెలిపారు షెడ్యూల్లో కులాలలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిని సాధించి అందరికీ రిజర్వేషన్ల ఫలాలు అందాలంటే జాతీయస్థాయిలో మేధో మదనం జరగాలని పార్లమెంట్లో చర్చించి రాజ్యాంగబద్ధంగా 2/3 మెజార్టీతో వర్గీకరణ చేపట్టాలని రాష్ట్రాలు ఏకపక్షంగా చేయడం పట్ల నాయకులు తీవ్రంగా ఖండించారు.



## ఘనంగా గోపి. జానకిరాములు జన్మదిన వేడుకలు

**కూసుమంచి, మార్చి 18 (ప్రజాజ్యోతి) :** కూసుమంచి మండల కులవివక్ష వ్యతిరేకపోరాట సమితి మండల అధ్యక్షుడు గోపె జానకిరాములు జన్మదిన వేడులకు మంగళవారం పండుగలా నిర్వహించారు. జానకిరాములు స్వగ్రామం జీళ్లచెరువు గ్రామంలో ఈ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా జానకిరాములు మాట్లాడుతూ కులవివక్షత వ్యతిరేక పోరాట సంఘంలో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందని, తనకు ఎన్నో పాఠాలు నేర్పిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం గ్రామస్తుల నడుమ జానకిరాములు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో గోపి. గోపి, పి. నవీన్ , కె. మహేష్, శంకర్, కె.?శ్యాం, రమ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

రాగా, 2450 పరిష్కరించామని, 411 దరఖాస్తులు తిరస్కరించామని, 491 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 8 క్రింద 11 వేల 820 దరఖాస్తులు రాగా, 9వేల 573 పరిష్కరించామని, 1320 దరఖాస్తులు తిరస్కరించామని, 927 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఉన్న 1459 పోలింగ్ కేంద్రాలకు గాను ఈవిఎం గోడౌన్ లో 5 వేల 824 బ్యాలెట్ యూనిట్లు, 2 వేల 202 కంట్రోల్ యూనిట్ లు, 2 వేల 218 వివి ప్యాట్ లు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు వ్యయ వివరాలు నమోదు చేయలేదని అదనపు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను



నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు, ఫిర్యాదులు, సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో బి.ఎస్.పి. పార్టీ ప్రతినిధి సి.హెచ్. నాగేశ్వర్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యా సాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఎన్. నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి లింగా బోయిన సతీష్, టిడిపి పార్టీ ప్రతినిధి పి.టి.ఆర్. కృష్ణ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.